# వైసీపీ విజయానికి కృషి చెయ్యండి

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఎన్ ఏ డీ వైసీపీ పార్టీ కార్యాలయంలో 56వ వార్డు క్యాడర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు జరగడానికి ఇంకా 17 రోజులే ఉన్నాయని, ప్రతి నిమిషం వృథా చెయ్యకుండా, ఓటరు వద్దకు వెళ్లాలని తెలిపారు. పార్టీ విజయానికి పనిచేసే పార్టీ కార్యకర్తను గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం కల్పిస్తే, జీవితాంతం మీతోనే ఉంటానని, 14 వార్డుల్లో కంటే 56 వ వార్డులో మెజార్టీ ఓట్లు వచ్చే విధంగా కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. నేటి నుండి అలుపు లేకుండా, సమయం వృథా చెయ్యకుండా ప్రతి ఒక్కరూ వైసీపీ గెలుపు కోసం పాటుపడాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల తో పాటు నియోజకవర్గం ఇంచార్జ్ గా గత 18 నెలలుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి, ఓటును అభ్యర్థించాలని కోరారు. వార్డు లోని ప్రతీ ఇంటికి వెళ్లి ఓటరుని కలిసి, వైసీపీ కి మద్దతు తెలిపే విధంగా కృషి చెయ్యాలని పేర్కొన్నారు. 175 నియోజకవర్గాల కంటే బెటర్ గా నియోజకవర్గంలో కృషి చేశామని, అభివృద్ధిని వివరించాలని వివరించారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే లతో తనను పోల్చవద్దని, జీవితాంతం మీతోనే ఉంటామని తెలిపారు. పదేళ్లగా కనిపించని గణబాబు లా కాదని నిత్యం మీతోనే ఉంటానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా గెలిపిస్తే, నియోజకవర్గం అభివృద్ధి కి రెట్టింపు పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఆడారి సోదరి పిల్లా రమా కుమారి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి నిత్యం పాటుపడే వ్యక్తి ఆడారి ఆనంద్ కుమార్ అని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తే, ప్రజల అభివృద్ధికి పాటుపడతారని హితవు పలికారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున ప్రతి ఒక్కరూ కష్టపడి పని చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక, స్థానికేతరులు అన్న గణబాబు పై ఆమె మండిపడ్డారు. స్థానికుడు అని చెప్పుకుంటున్న గణబాబు ఎమ్మెల్యే గా పదేళ్లు ఉండి, నియోజకవర్గ ప్రజలను గాలికొదిలేసారని ఏద్దేవా చేశారు. ఆడారి ఆనంద్ విశాఖలో పుట్టారని, స్థానికుడే అని అన్నారు. కూటమి అభ్యర్థులు ఉమ్మడి విశాఖలో స్థానికేతరులు ఉన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పేడాడ రమణి కుమారి, 56 వ వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అజ్ఞాతవాసి కొణతాలకు పట్టాభిషేకం జరిగేనా?

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ సన్యాసం తీసుకున్నారు. వారంతా ఇపుడు జనసేనలో చేరడం, దానిని హైప్ చేసుకుని కొణతాల రాకతో పార్టీ పుంజుకుందని కలరింగ్ ఇవ్వడం తెలిసిందే. కాగా, సినీ ఆర్టిస్టులతో ఆర్భాటం చేసినా ఫలితం శూన్యమేనా? అనే వాదన లేకపోలేదు. ఇదంతా 15 రోజుల కిందట ముచ్చట. సీన్ కట్ చేస్తే ఇపుడు కొణతాల వెంట కూటమి పార్టీ నాయకులు ఏరి ? ఒకరిద్దరు నాయకులు మినహా మిగిలిన వారంతా ఎందుకు ముఖం చాటేసారు ? అనకాపల్లిలో ఏం జరుగుతుంది ? రామకృష్ణ కు పట్టాభిషేకం జరిగేనా ? అన్న చర్చ

# కారిగూడ ఒంద్రుజోల పంచాయితీల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రచారం

కొత్తూరు, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: కొత్తూరు మండలం కారిగూడ, ఒంద్రుజోల పంచాయితీల్లోఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం సాయంత్రం విశృతం గా పర్యటించారు. ఒంద్రుజోల కు చెందిన దేశం పార్టీకి చెందిన నేత నిమ్మగడ్డ కృష్ణమూర్తి ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆయనతో పాటు పదిహేను కుటుంబాల వారిని పార్టీ కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కారిగూడ పంచాయితీ పరిధిలో శ్రీరాముల గూడ తుమ్మలగూడ లో ఆమె ఎన్నికలప్రచారం నిర్వహించారు. గిరిజన మహిళలుతో ఆమె మాట్లాడుతూ జగనన్న అధికారం లోనికి రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్ళీ పాతపట్నం నుండిగెలిపించాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటేస్తామని గిరిజనులన్నారు. ప్రచారంలో కొత్తూరు కోపరేటివ్‌సొసైటీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జడ్పిటిసి కామక భాగ్యవతి తోట సోదరులు నందకుమార్, కిరణ్ కుమార్, గోగుల వరప్రసాదరావు నాయుడు, బూర్లె శ్రీనివాసరావు, గంధవరపు నాగేంద్ర, తీర్లంగి కృష్ణ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని చుట్టేస్తున్న ధర్మాన కోడళ్లు

(మొదటి పేజీ తరువాయి)

శ్రావణి, గ్రీష్మ లు జోరుగా హుషారుగా పట్టణాన్ని చుట్టుముట్టేస్తున్నారు. ఇంటింటికి మేడలపైకి ఎక్కి మరీ దాసన్న ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. ప్రతీ వీధిలో వందలాది మంది మహిళలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెంట నడవగా.పట్టణంలో ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుతున్నారు.మేం దాసన్న కోడళ్ళం.... మామయ్యను ఆశీర్వదించండి... ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండని అప్యాయంగా అభ్యర్థిస్తున్నారు. దాసన్న ఎన్నికల ప్రచారానికి కోడళ్ళు శ్రావణి, గ్రీష్మ ల ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తున్నారు.

# వైసీపీలో 'ఖాతా' చేరేనా ?

(మొదటి పేజీ తరువాయి)

చేర్చుకోవడం విచిత్రంగా ఉందంటున్నారు. అసలు పార్టీలోకి చేరిన ఖాతాకేనా ఈ విష్ యు అర్థమైందా లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి నీచపు రాజకీయాలను చేస్తున్న కార్పొరేటర్ కు టిడిపి పార్టీకి వార్డు ప్రజలు గట్టిగా బుద్ధి చెపుతారని పలువురు సీనియర్లు అంటున్నారు. కనీసం 50 మందికి కండువా వేయలేదు అంటే మనకే అర్థ మవుతుంది. నాడు టీడిపి లో చేరిన యువకులు నేడు వైసీపీ జెండా పట్టుకుని తీగుతున్నారు అంటే.. ఆ రాజకీయం ఏమిటో గంధం శ్రీనివాసరావు కే తెలియాలి. ఎవరి లబ్ధి కోసం.. ఆ సమావేశం ఏర్పాటు చేశారో ఆ శ్రీనివాసుడి కే తెలియాలి. వార్డు రాజకీయం పల్లా శ్రీనివాసరావు దృష్టి సారించ వలసిన అవసరం ఎంతైనా ఉంది..?

# ఎస్.ఎస్.టి. బృందాల పనితీరును పరిశీలించిన వ్యయ పరిశీలకులు రెంగరాజన్

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించిన ఆయన ఎస్.ఎస్.టి. బృందాలు చేపడుతున్న చర్యలను గమనించారు. ఈ క్రమంలో అధికారులకు పలు సూచనలు చేశారు. విధి నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ రూపొందించిన రూల్ బుక్ ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. సాధారణ పౌరుల పట్ల గౌరవప్రదంగా ఉండాలని.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని వ్యయ పరిశీలకులు రెంగరాజన్ సూచించారు.లఆయన వెంట సమన్వయకర్త, ఇండస్ట్రీస్ జేడీ పీహెచ్. గణపతి, ఇతర అధికారులు ఉన్నారు.

# ఉత్తరంలో 'ఫ్యాన్' స్పీడ్‌కు...

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు కనిపిస్తా యంటూ పలువురు గగ్గోలుపెడతున్నారు. విశాఖ మహా నగరంలో కొత్తగా నిర్మించే ఇళ్లతో పాటు పాత ఇళ్లను ఆధునికీకరిం చేందుకు కూడా నిత్యం పనులు జరుగుతుం టాయి. కొత్త వాటికి ఎలాగూ ప్లాన్ తీసుకుంటారు. అలాగే అదనపు అంత స్తులకు కూడా జీవీఎంసీ నుంచి అనుమతి తీసుకుంటారు. అనుమతి తీసుకోకుండా ఏ నిర్మాణం చేసినా దాన్ని తొలగిస్తారని భావించే యజమానులు జీవీఎంసీ అధికా రులతో తలనొప్పులెందుకనే ఉద్దేశ్యంతో ముందస్తు అనుమతులు తీసుకుంటున్నారు. కానీ కొన్ని పాత ఇళ్ల యజమానులు మాత్రం పోర్టికో పెంపు...ఇతర పనులు చేసుకుంటుంటే దారుణంగా వీరు వ్యవహరించడం ఇప్పుడు నార్త్ అభ్యర్థి కేకే రాజుకు షాక్ కొట్టేలా ఉంది. ఆయనకు వచ్చే మెజార్టీ ఓటింగ్‌ను దారుణంగా దెబ్బ తీసేలా ఉంది. ఇవేమీ గ్రహించని వార్డు నేతలు మాత్రం ఎంచక్కా ఇదే అదునుగా సొమ్ము చేసుకుంటున్నారు. నగరంలోని 13వ వార్డు కార్పొరేటర్ భర్త వ్యవహరిస్తున్న తీరు వైసీపీ అభ్యర్థి కేకే రాజు గెలుపునకు ప్రతిబంధకంగా మారింది. పార్టీ అభ్యర్థి విజయానికి ప్రచారం చేయాల్సిన వార్డు నేతలు తమ సొంత లాభం కోసం ఇలాంటి కక్కుర్తి పనులు చేయడాన్ని ప్రజలు దారుణంగా చెప్పుకుంటున్నారు.

# కూటమి వైపే.. గూడేల చూపు!

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతకే మద్దతు పలుకుతున్నామని అడవిబిడ్డలు తెగేసి చెబుతున్నారు. సాక్ష్యాత్తు కేంద్రంలోని ఎన్డీయే నేతలు అరకు ఎంపీ అభర్ధిగా గీతను రంగంలో దించారు. దీంతో ఇప్పుడు ఉత్తరాంధ్రాలో రాజకీయం వేడెక్కినట్టయింది. ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న అరకు పార్లమెంట్ రాష్ట్ర విభజన తర్వాత గత రెండు సార్లు వైసీపీ చేజిక్కించుకుంది. ఈసారి శెట్టి తనుజా రాణిని బరిలో దించినప్పటికీ రాజకీయాలు ఆమెకు కొత్త. పైగా ఆమె ప్రచారంలోను వెనుకబడి వున్నారు. తనుజా మామ అయిన ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ అవినీతి, అక్రమాల్ని గిరిజనులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇవన్నీ కొత్తపల్లి గీతకు ప్లస్ కానున్నాయి. కూటమి పార్టీలైన జనసేన, టీడీపీ సహకారంతో గీత ఇప్పటికే తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె వెళ్లిన చోటల్లా ప్రజలు గీతకు బ్రహ్మరథం పడుతున్నారు.

అరకు పార్లమెంటరీ పై నిర్లక్ష్యం

అరకు ఎంపీ నియోజకవర్గాన్ని అధికార ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక నేతలు గాలికొదిలేశారు. 2019నుంచి ఇప్పటివరకు చేసింది శూన్యం అని గిరిజనులే చెబుతున్నారు. కేంద్ర నిధుల్నీ బొక్కేశారని ఆరోపిస్తున్నారు. అదే విధంగా మతమార్పిడుల్ని కూడా ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అందుకే ఇప్పుడు ఆ గిరిజన గ్రామలన్నీ కొత్త నాయకత్వం కావాలనుకుంటున్నాయి. గతంలో ఎంపీగా కొత్తపల్లి గీత పని చేసినప్పుడు కోట్లాది రూపాయల విలువైన పనులు చేపట్టారు. గీతాస్ ట్రస్టు ద్వారా అడివి బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపారు. అందుకే ఆమెకే అక్కడివారు మద్దతు పలుకుతున్నారు. వైసీపీ అరకు కోటకు బీటలు తప్పవంటూ అక్కడివారు చెబుతున్నారు. అంతే కాకుండా ఆర్ఎస్ఎస్ కూడా ఇక్కడ చాప కింద నీరులా తన పని తాను చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వ పథకాల్ని, బీజేపీ విజయాల్ని గిరిజనం దృషికి తీసుకువెళ్తోంది. వాస్తవానికి అరకు పార్లమెంట్ పరిధిలో దాదాపు అభివృద్ధి పనులన్నీ కేంద్రం సహకారంతోనే కొనసాగుతుంటాయి. అందుకే క్షేత్రస్థాయిలో అన్నీ తెలిసిన వ్యక్తి, గిరిజనుల మనసెరిగిన వారు, ఆర్థికంగా మెరుగైనవారు, పార్లమెంట్ నియోజక వర్గాన్ని ఇప్పటికే ఒకసారి నడిపించిన వ్యక్తిగా కొత్తపల్లి గీతను సరైన అభ్యర్థిగా గిరిజనులు భావిస్తున్నారు. స్థానికంగా టీడీపీ, జనసేన పార్టీల బలం కొత్తపల్లి గీతకు తోడ్కెంది. కొత్తపల్లి గీత తన వాక్చాతుర్యంతో అందర్నీ ఆకట్టుకొంటూ కలుపుకొని వెళ్తున్నారు. కూటమి పార్టీలకు అక్కడి క్యాడర్ కూడా సహకరించడం లేదని తెలుస్తోంది. దీంతో వారు కూడా గీతకే మద్దతించేందుకు సిద్ధమైపోయారని చెబుతున్నారు. వైసీపీలో రెబల్స్ కూడా అక్కడ ఇమడలేక గీతమ్మ అంటూ ఆమె పంచన చేరుతున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక సహకారం, స్థానిక నేతల అండదండలు, వైసీపీలోని ఒక వర్గం సహాయం, బీజేపీ ప్రత్యేక బృందాల సహకారం ..ఇవన్నీ కొత్తపల్లి గీత విజయానికి పరమపద సోపానాలుగా చెబుతున్నారు.

మోడీ మాటే వేదం

కొత్తపల్లి గీత బీజేపీలో చేరక ముందు నుంచే ప్రధాని మోడీకి దగ్గరయ్యారు. మోడి ఆదర్శ ప్రజాపాలన నచ్చి గీత తన పార్టీని కూడా బీజేపీలోనే విలీనం చేశారు. ఒక గిరిజన బిడ్డగా గీత అంటే కూడా మోడీకి ఎంతో ఆప్యాయమని చెబుతారు. అరకు పార్లమెంట్ నుంచి పోటీ చేయమని ప్రధానే సూచించడంతో గీత బరిలోకి దిగారు. గీత గెలుపు కోసం ప్రధాని కార్యాలయం కూడా ప్రత్యేక దృష్టి సారించినట్టు చెబుతున్నారు. అందువల్లనే గీత నామినేషన్ ఘట్టానికి ప్రధాని మోడీ తనకెంతో సన్నిహితుడైన కేంద్ర మంత్రి ఫగల్ సింగ్‌ను పంపారు. పలు మార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా పని చేసిన సింగ్ అరకు పార్లమెంట్ పరిధిలో

# మే 10న లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించే స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతించాలని, ఇతర కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. 10వ తేదీ ఉదయం మొదటి దర్శనం అనువంశిక ధర్మకర్త, అనంతరం తితిదే నుంచి పట్టువస్త్రాలు సమర్పించే వారికి, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు, దాతలకు అంతరాలయ దర్శనాలు ఉంటాయని పేర్కొన్నారు. పొలిటికల్ ప్రోటోకాల్ ఉండబోదని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. టిక్కెట్ల విక్రయ ప్రక్రియను సజావుగా నిర్వహించడానిరి నగర పరిధిలోని ఎంపిక చేసిన బ్యాంకుల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, మే నెల 6 లేదా 7వ తేదీ లోపు టిక్కెట్ల విక్రయాల ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అంతరాలయ దర్శనాలను ఒక గంటకే పరిమితం చేశామని, 10వ తేదీ ఉదయం 3.30 నుంచి 4.30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తామని చెప్పారు.

తర్వాత వచ్చిన వారికి అంతరాలయ దర్శనాలు ఉండబోవని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కొండపైకి వాహనాల రాకపోకలను గణనీయంగా తగ్గించాలని, ఆ మేరకు పోలీసు విభాగ అధికారులు ప్రణాళికాయుత చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కొండ దిగువ నుంచి పైకి తరలించేందుకు, దర్శనం అయిపోయిన తర్వాత కొండ దిగువన దించేందుకు అనువుగా తగినన్ని బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎక్కడికక్కడ క్యూలైన్లలో విరివిగా తాగునీటి కేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మరుగుదొడ్లు ఇతర వసతులు సమకూర్చుతున్నట్లు చెప్పారు. విభిన్న ప్రతిభావంతులకు ఆ రోజు సాయంత్రం 4.00 నుంచి 5.00 గంటలకు దర్శనం కోసం స్లాట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. దేవాదాయ శాఖ అధికారులు ఇతర అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని పటిష్ట ఏర్పాట్లు చేసి, చందనోత్సవాన్ని విజయవంతం చేయాలని దేవస్థానం

ఇఒ శ్రీనివాసమూర్తిని కోరారు.

**శ్రీ స్వామి వారి చందనోత్సవ రోజున పరోక్ష అష్టోత్తర శతనామార్చిన సేవా సౌకర్యము**

ఈ సందర్భంగా ఏప్రిల్ 10వ తేదీన జరిగే ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం సింహాద్రి నాధుని నిజరూప దర్శనకు రాలేని భక్తుల కొరకు సింహాచలం దేవస్థానం ప్రవేశపెట్టిన పరోక్ష సేవ విధానాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. శ్రీ స్వామి వారి చందనోత్సవ రోజున పరోక్ష అష్టోత్తర శతనామార్చిన సేవా సౌకర్యము కొరకు భక్తులు రూ:1116/- ఆన్ లైన్ ద్వారా చెల్లించిన వారికి, వారి గోత్రం నామాలతో శ్రీ స్వామివారి సన్నిధిలో అష్టోత్తర శతనామార్చిన చేయబడుతుందని, తదుపరి వారికి శ్రీ స్వామివారి నిర్మాల్య చందనము మరియు ప్రసాదము పోస్టల్ ద్వారా పంపబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారు ఈ యొక్క సేవను వినియోగించుకోవాలని భక్తుల్ని కోరారు. ఈ సందర్భంగా పరోక్ష సేవ టికెట్ మొదటిగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, పోలీసు, విద్యుత్, వైద్య, రవాణా, ఆర్టీసీ, రెవెన్యూ తదితర విభాగాల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రచారానికి పదును పెట్టిన పుష్ప శ్రీవాణి

(మన్యం జిల్లా ప్రతినిధి-మేజర్ న్యూస్)

పార్వతీపురం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్నికల నగరా మోగి నెల రోజులు దాటింది. అన్నిచోట్ల అధికార, ప్రతిపక్ష కూటమి పార్టీలతోపాటు స్వతంత్రులు ఇతర పార్టీ నేతలు ప్రచార పర్వానికి తెర తీసి నేటికీ తారాస్థాయికి చేరుకున్నాయి. అదే క్రమంలో మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన పాముల పుష్ప శ్రీవాణి ముచ్చటగా మూడోసారి గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డి అన్నీ తానే ఒకవైపు ప్రచారాలను వదిలి పెడుతూ మరోవైపు విపక్ష రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేస్తూ పనిలో పనిగా పార్టీ గెలుపు కోసం గ్రామస్థాయి నుండి నియోజకవర్గ పరిధిలోని నాయక గణాన్ని అప్రమత్తం చేస్తూ మరింత ముఖ్యంగా నియోజకవర్గ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటూ తన పట్ల ఉన్న ఆదరభిమానాలను చెక్కుచెదరకుండా కాపాడుకుంటూ ఒక మాటలో చెప్పాలంటే రాజకీయ అష్టావధానాన్ని నడుపుతున్నారంటే వయసులో చిన్న అయినా రాజకీయ రంగంలో మిన్నగా రాణిస్తూ ముందుకు పోతున్నారంటే పుష్ప శ్రీవాణి రాజకీయ పరిణితి ఇట్టే పసిగట్టవచ్చు. ఇప్పటికే నియోజకవర్గంలోని కొమరాడ, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జిఎంవలస, గరుగుబిల్లి మండలాల్లో మొదటి విడత ప్రచారం ముగించి మళ్లీ పెడతా ప్రచారంలో బిజీగా ఉన్నారు. అన్ని గ్రామాల్లో పార్టీ క్యాడర్ ను ఉత్సాహపరుస్తూ ఎన్నికల సమరానికి సమాయత్వం చేస్తూ దూకుడు పెంచారు. అసలే విపక్ష కూటమి పార్టీలో కౌరవ సైన్యం కుటిల తాంత్రికలు పన్నుతున్న పన్నాగాలను ఆద్యాంతం గమనిస్తూ దీటైన సమాధానం ఇస్తూ అన్నీ తానే తన వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు, తన భర్త శత్రుచర్ల పరీక్షిత్ రాజు దిశా నిర్దేశంతో తన కుటుంబానికి నియోజకవర్గంలో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ ఎప్పటి మాదిరి మద్దతును అభ్యర్థిస్తూ ముందుకు పోతున్నారు. పుష్ప శ్రీవాణి ప్రచారానికి ప్రాంతాలతో సంబంధం లేకుండా వర్గాలతో సంబంధం లేకుండా గిరిజనులు గిరిజనేతరులు బడుగు బలహీన వర్గాలు అందరూ మద్దతును రెట్టింపు ఉత్సాహంతో తెలుపుతుండడంతో పార్టీలో జోష్ పెరిగింది. ముఖ్యంగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సీఎం జగన్మోహన్ రెడ్డి అమల్లోకి తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ఈ ప్రాంతంలో అత్యధిక శాతం గిరిజనులకు ఇతరులకు అందుబాటులోకి రావడం బాగా కలిసి వచ్చే అంశంగా కనిపిస్తుంది. దాదాపుగా 90 శాతం కుటుంబాలు సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయని ఎట్టి పరిస్థితుల్లో వాటికి దూరం కాకూడదన్న ఆలోచనతో ఆయా వర్గాలు పుష్ప శ్రీవాణి నాయకత్వానికి అండగా నిలుస్తాయి. రాష్ట్రంలో ఏ రిజర్వుడు నియోజకవర్గ అభివృద్ధి చందనంతా విధంగా కురుపాం నియోజకవర్గ అభివృద్ధి బాట పట్టడంతో పాటు గిరిజనుల స్థితిగతులు మారి ఆమెపట్ల సానుకూల దృక్పథంతో ఉన్నాయి. ఆమె ప్రచారానికి అందుతున్న ప్రజాదరణ మద్దతు పార్టీ వర్గాలను ఆనందపరుస్తున్నాయి. ఈసారి ఎన్నికలు ఆమెకు ఓ ప్రత్యేకతను చాటాయి. గతంలో రెండు సార్లు ఎన్నికల ఆమె మామ శత్రుచర్ల చంద్రశేఖర్ రాజు దగ్గరుండి అన్ని తానే చూసుకుంటూ సునాయాసంగా గెలుపు తీరాలకు దాటు వేశారు అయితే ఈసారి ఆయన లేని లోటును భర్తీ చేయలేము అని చెబుతూనే అంతకుమిన్నగా మారుమూల గిరిజన గ్రామాల్లో గిరి పుత్రులతో మమేకమై వారిలో ఒకరిగా గుర్తింపు పొందుతూ ప్రచారానికి కొత్త శోభ తీసుకువస్తున్నారు. ఉదయం సాయంత్రం తేడా లేకుండా మండుటెండను సైతం లెక్కచేయకుండా సుడిగాలి పర్యటనలు చేపడుతూ ప్రచార కార్యక్రమాలను ముందస్తు కార్యాచరణలో భాగంగా అమలు చేస్తూ విపక్ష పార్టీల కంటే నాలుగడుగులు ముందే ఉంటున్నారని రాజకీయ పండితులు అంచనా వేయడంతోనే ఆమెకు ఎవరూ లేరు సాటి ఆమెకు ఆమె పోటీ అన్న చందాన నియోజకవర్గ పరిస్థితి ఉంది. మరి బ్యాలెట్ నాడు ప్రజలు ఏ మేరకు ఆమోదం తెలిపి భవితను నిర్ణయిస్తారో వేచి చూడాల్సిందే.

# వైసీపీని మించిన సంక్షేమం

విశాఖపట్నం, ఏప్రిల్ 27: సంక్షేమ పథకాల అమలులో40 ఏళ్ల ట్రాక్ రికార్డ్ ఉన్న తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ తెలుసునని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు మించి కొత్త పథకాలు అందజేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. శనివారం రాత్రి గుడ్లవాని పాలెం, సాగర్ నగర్, తాటిచెట్లపాలెం, రాజీవ్ నగర్, బీసీ కాలనీ, స్వర్ణభారతి నగర్, పెద రుషికొండ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు అమలు చేస్తున్న పథకాలనే అమలు చేస్తామని వైసీపీ మేనిఫెస్టోలో వెల్లడించారని, 3 వేల పెన్షన్ ను అయిదేళ్ల తర్వాత 3,500 కు పెంచుతామని ప్రకటించారని చెప్పారు. అంతకు మించి పెన్షన్ 4 వేలు చేస్తామని, 50 ఏళ్లు దాటిన బీసీలకు పెన్షన్ వర్తింపజేస్తామని ఇప్పటికే చంద్రబాబు సూపర్ సిక్స్ లో చేర్చారని తెలిపారు. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా వైసీపీ ప్రభుత్వం ఒకరికే అమ్మ ఒడి ఇస్తోందని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 15 వేలు చొప్పున ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పామన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు దాటిన మహిళలకు 1,500 చొప్పున భృతి కల్పిస్తామని వివరించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి కల్పిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమాన్ని మించి మంచి చేస్తామనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు.

తప్పుడు ప్రచారమే వైసీపీ అజెండా

టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తారు తప్ప సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వరని మొన్నటివరకు తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ, టిడిపి మేనిఫెస్టో అమలు చేయాలంటే కావాల్సిన 2 లక్షల కోట్లు ఎక్కడినుంచి తెస్తారని ప్రశ్నిస్తూ కొత్త డ్రామాకు తెర తీశారని గంటా విమర్శించారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచడం ద్వారా పథకాలను సమర్థంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు.

మీ అభిమానమే మళ్లీ భీమిలికి వచ్చేలా చేసింది

తన పట్ల నియోజకవర్గంలోని ప్రజల ఆదరాభిమానాలే మళ్లీ భీమిలిని కోరుకునేట్టు చేశాయని గంటా శ్రీనివాసరావు చెప్పారు. శనివారం కొమ్మాది కె-3 కాలనీలో మాట్లాడుతూ 2014లో 37 వేలకు పైగా మెజారిటీతో గెలిపించడం వల్ల చంద్రబాబు తన మంత్రివర్గంలో కీలకమైన విద్యా శాఖను కేటాయించారన్నారు. 2014-19లో భీమిలి నియోజకవర్గంలో 3,800 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశానని, ప్రజల అభిమానం, అండదండలతోనే అది సాధ్యపడిందని తెలిపారు. శ్మశాన వాటిక, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మే 13 న జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎంపీగా శ్రీభరత్ ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భీమిలి టిడిపి ఇంచార్జి కోరాడ రాజబాబు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొత్స, గుడివాడలను గెలిపించాలి

గాజువాక, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:

గాజువాక నియోజకవర్గం స్థానిక టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం గాజువాక వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌కు మద్దతుగా 'వెలమ ఆత్మీయ సమావేశం' నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా విశాఖ ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాధ్, వైయస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాధం, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, వెలమ సంఘం నాయకులు రాజాన వెంకటరావు, చీకటి సత్యనారాయణ, పైలా క్రిష్ణారావు, వివిధ వెలమ సంఘాల అధ్యక్షులు నాయకులు పాల్గొని వైయస్ఆర్ సిపి ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీని, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాధ్‌ని గెలిపించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# అరకు పార్లమెంట్‌ను చుట్టొచ్చిన గీతమ్మ

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారంలో భాగంగా గీతక్క వెంటే గిరిజనులు పదం కలిపారు.

**రోడ్ షోలకు భారీ స్పందన**

పార్వతీపురం, సాలూరు, కురుపాం నియోజకవర్గ పరిధిలో కొత్తపల్లి గీత చేపట్టిన రోడ్ షోలకు విశేష స్పందన కనిపించింది. స్థానిక ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి ఆమె ప్రచార రథంపై నుంచి గిరిజనుల కష్ట సుఖాల్ని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లను ఆకట్టుకున్నారు. గిరిజన గూడేల్లో నడుస్తూ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అశేష జనవాహిని మధ్య ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేపట్టిన కరతాళ ధ్వనులతో మన్యం జిల్లా దద్దరిల్లింది. రహదారి కిరువైపులా పెద్ద సంఖ్యలో ఆమెకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ప్రత్యర్థి కంటే మెరుపు వేగంతో గీతమ్మ అన్ని ప్రాంతాల్నీ చుట్టిరావడంతో కొత్తపల్లి గీత వర్గంలో హుషారు కనిపిస్తోంది. సుడిగాలి పర్యటనలో స్థానిక గిరిజనులతో ఆమె మమేకమయ్యారు.

# అనుమానస్పద స్థితిలో వేపగుంట విలేఖరి మృతి

దేవరాపల్లి, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ : మండలంలోని ముషిడిపల్లి కొటాన వారి కళ్లాల సమీపంలోని నెల (బావి) లో పడి వేపగుంటకు చెందిన సింగూరు రవి కుమార్ (45) అనే వ్యక్తి శనివారం అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. ఈయన వేపగుంటలో ఈనాటి వార్త దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్నాడు. ఇతని భార్య అనురాధ, విహాన్, భన్సీ అనే ఇద్దరు కుమారులున్నారు. ఇతని కుటుంబం హైదరాబాదులో నివాసం ఉండగా, ఈ వ్యక్తి తన తండ్రి జగన్నాథంతో కలిసి వేపగుంటలో నివాసం ఉంటున్నారు. మృతుడి తమ్ముడు సింగూరు సుధాకర్ చెప్పిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అన్నదమ్ములిద్దరు ద్విచక్ర వాహనంపై ముషిడిపల్లిలో పరిచయస్తుడైప విశ్రాంతఉపాధ్యాయుడు దార్ల సత్యారావు పొలంలోకి శనివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో వచ్చారు. అతనితో కాసేపు మాట్లాడిన తరువాత విశ్రాంత ఉపాధ్యాయుడు పొలం పనిలో నిమగ్నమయ్యారు. అన్నదమ్ములిద్దరు పొలంలో ఉన్న బావిలో స్నానానికి దిగారు. కొంత సేపు ఈత కొట్టారు. రవికుమార్ బావిలో మెట్టుపై కూర్చొని ఉండగా, అతని తమ్ముడు సుధాకర్ బావి బయటకు వచ్చేశాడు. బయటకు రమ్మని తన అన్నను పిలిచినా చాలా సేపు బయటకు రాలేదని, తాను వెళ్లి చూసే సరికి తన అన్న బావిలో కనిపించకపోవడంతో మునిగిపోయి ఉంటాడని అనుమానంతో చుట్టుపక్కల రైతుల్ని పిలిపించి వెతికించగా, తన అన్న మృతదేహం లభ్యమయ్యిందని మృతుడి తమ్ముడు పోలీసులకు తెలిపారు. మృతుడి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నాగేంద్ర తెలిపారు.

# తండ్రి గంటా విజయానికి తనయుడు రవితేజ మద్దిగ్రామంలో ఇంటింట ప్రచారం.

పద్మనాభం, ఏప్రిల్27,మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గానికి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి గంటా శ్రీనివాసరావు విజయాన్ని కాంక్షిస్తూ తనయుడు గంటా రవితేజ శనివారం రాత్రి మద్దిగ్రామం, విలాసఖానపాలెం గ్రామాలలో మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ, మాజీ అధ్యక్షుడు కాళ్ల నగేషకుమార్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారంను నిర్వహించారు. రవితేజకి గ్రామం నుండి ప్రజలు గజమాలలతో ఘనమైన స్వాగతం పలికారు. ముందుగా ఆయన పద్మనాభం గ్రామంలో కుంతీమాధవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. అలాగే గ్రామంలో కొలువుదీరిన పైడితల్లిమ్మ గుడిలో పూజలు చేసారు. అనంతరం గ్రామాలో సూపర్ సిక్స్ కరపత్రాలను అందజేసి అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్ లను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఇంటింట ప్రచారం చేసారు. అడుగడుగున ప్రజలు కుంకమ దిద్ది హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు లీలావతి,పద్మ, జెడ్పీటీసీ దామోదరరావు ,నాయకులు , కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.



# అవంతి సమక్షంలో వైకాపాలో చేరికలు

భీమునిపట్నం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: అవంతితో ఢీకొడితే ఓడిపోతానని భయపడి గంటా శ్రీనివాసరావు దిగజారుడు రాజకీయాలకు తెర లేపాడని జీవీఎంసీ నాల్గో వార్డ్ గ్రామ పెద్దలు, కుల పెద్దలు వాసుపల్లి పెద్ద అమ్మోరు ఆరోపించారు. టీడీపీ నేతలు గంట అనుచరులు తనను బలవంతంగా విశాఖపట్నం తీసుకెళ్లి మభ్యపెట్టి టీడీపీ కండువా కప్పి ఫోటోలు తీసి.... టీడీపీ పార్టీలో చేరినట్టు వల్లే నిర్ణయం చేసేసారు. సినీ ఫక్కీలో ఇలా మోసం చేయడం పై అమ్మోరు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. తనకు జరిగిన అన్యాయం పై భీమిలి అవంతి గారి క్యాంప్ కార్యాలయం వద్దకు వచ్చి అవంతి కి మొర పెట్టుకున్నారు.గంటా చేసిన మోసం పై కన్నీరు పెట్టుకున్నారు. గతంలో గంటా అనుచరులు తో ఆయన అనుభవించిన కష్టాలు కోర్టు కేసులు, కొట్లాటలు గురించి చెప్పు కొచ్చారు. గంటా వలన తాను అనుభవించిన మానసిక క్షోభ ను అవంతి తో చెప్పుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. తనను ఇబ్బంది పెట్టి న వారి తో పనిచేయడం ఇష్టం లేకనే తన పని తాను చేసుకునే సమయంలో బలవంతం గా టీడీపీ కండువా కప్పి మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. ఇన్నేళ్లు గంటా రాజకీయం ఏవిదంగా చేస్తున్నారో ఈ ఘట్టం ఉదాహరణ గా చెప్పు%ష్ట్ర% కొచ్చారు.అంతే కాకుండా అవంతి శ్రీనివాసరావు నాయకత్వం నచ్చి ఆయన సమక్షంలో వైసీపీ పార్టీ కండువా వేసుకున్నారు. అవంతి ని భారీ మెజారిటీ తో గెలిపించి గంటా కు తగిన బుద్ధి చెప్పాలన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు



**పార్వతీపురం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజక వర్గం పరిధిలో గల కొమరాడ మండల కేంద్రం, విక్రంపురం పోలింగ్ కేంద్రాలను పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద శనివారం పరిశీలించారు. వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు గుర్ కరణ్ సింగ్, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి, కురుపాం శాసన సభ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి వి వెంకట రమణ, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## 29న సీఎం జగన్మోహన్ రెడ్డి సభ విజయవంతం చేయండి

### పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



**చోడవరం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణంలో ఈనెల 29 వ తేదీ సోమవారం ఉదయం జరగబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని వై.ఎస్. ఆర్ పార్టీ శ్రేణులకు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ శ్రీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి 300 నుండి 500 మందికి తగ్గకుండా సన్నద్ధం చేయాలని, సభకు వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చూడాలన్నారు. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులతో పాటు ప్రతి నాయకుడు, కార్యకర్త సమావేశం విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శరగడం చిన అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, శరగడం సిమ్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకట్రావు( డి.వి.ఆర్), సూరిశెట్టి నాగ దుర్గ గోవిందా, పల్లా నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి ఆర్వో శుభం బన్సల్



**పాలకొండ, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** పాలకొండ నియోజకవర్గంలోని ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఇస్తోన్న ఎన్నికల శిక్షణ తరగతులను పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ శనివారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల శిక్షణ తరగతులను అధికారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలుంటే ఇప్పుడే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్ధతిగా మాట్లాడటం నేర్చుకో..

**పాలకొండ, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** నటుడు, జనసేన నేత పృధ్విరాజ్ పద్ధతిగా మాట్లాడుకోవడం నేర్చుకోవాలని వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి లిల్లీ పుష్పనాథం, 10 వ వార్డ్ కౌన్సిలర్ దుప్పాడ పాపి నాయుడు అన్నారు. స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడుతూ పవిత్రమైన దేవస్థానంలో ఎస్వీబీసీ చైర్మన్ గా ఉన్న నువ్వు చేసిన రాసలీలలు మర్చిపోయావా అంటూ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎవరినైనా పవన్ కళ్యాణ్ 4వ పెళ్లి చేసుకున్నారా అనటం పద్ధతి కాదని, నీకు నచ్చితే నీ కుటుంబ సభ్యలకు ఇచ్చి పవన్ కళ్యాణ్ కి పెళ్లి చేసుకో అంటూ ఎద్దేవా చేశారు. సంక్రాంతికి వచ్చిన గంగిరెడ్డుల్లా ఎన్నికలు వచ్చినపుడు ప్రజల మధ్యకి వచ్చి వెళ్లిపోవడం రాజకీయం కాదని , నీ లాంటి వారి వలనే సినీ పరిశ్రమకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. పాలకొండ నియోజకవర్గం కోసం పూర్తిగా తెలుసుకోకుండా మాట్లాడటం పద్ధతి కాదని, దమ్ముంటే చర్చ కు సిద్ధం అవ్వాలని అన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కి అన్ని ఏర్పాట్లు చేయాలి



**పాలకొండ, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** మే నెల 5 నుండి 9 వరకు జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కి అన్ని ఏర్పాట్లు చేయాలని పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ అన్నారు. శనివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం పాలకొండ హైస్కూలు ప్రాంగణాన్ని ఆర్వో ఎన్నికల సిబ్బంది మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆర్వో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సమయంలో ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండ నుంచి రక్షణ కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు చేయాలని సీఐకు సూచించారు. మండలం వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ, తహశీల్దార్లు, డీటీలు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటులను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్ రోహిళ్లా




**బొబ్బిలి, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పక్కాగా ఉండాలని ఎన్నికల అబ్జర్వర్ తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహిళ్లా తెలిపారు. ఈ మేరకు ఆయన గొల్లపల్లి మున్సిపల్ పాఠశాల లోని 74,75 పోలింగ్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై ఎన్నిక రిటర్నింగ్ అధికారి సాయిశ్రీ, తదితర అధికారులు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే మరికొన్ని సూచనలు,సలహాలు తెలియజేసారు.

## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం




**గుర్ల, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. అధికారులు కొంతమంది ప్రజా ప్రతినిధులు హాజరైనప్పటికీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఇటువంటి ఎజెండా లేకుండానే సభ ముగించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పొట్నూరు ప్రమీల హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు విద్యుత్తు వైద్యం ఉపాధి వేతనదారులకు నీడ మంచినీరు అందించే విధంగా చూడాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రతి గ్రామాల్లోనూ ప్రజలకు సౌకర్యాలు అందే విధంగా చూడాలన్నారు తాగునీటి సమస్య లేకుండా ఉండాలన్నారు ప్రతి గ్రామంలోనూ చలివేంద్రలు ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తిని తీర్చాలన్నారు ఎన్నికల సమయం కావడంతో ఎటువంటి హామీలు రాజకీయ ప్రసంగాలు చేయకూడదని అందువలన ఈ సభను ముగించడం జరుగుతుందన్నారు. మండల సిబ్బంది నిర్లక్ష్య వైఖరి.... మండల సిబ్బంది నిర్లక్ష్య వైఖరి అవలంబించారని చాలా మంది సభ్యులకి గాని అధికారులు గాని ఎవ్వరికీ మండల సర్వసభ్య సమావేశం ఉన్నట్లుగా తెలియపరచలేదని కొంతమంది సభ్యులు వాపోయారు. చాలావరకు విషయం తెలియక అధికారులు ప్రధాని హాజర కాకపోవడం విశేషం వచ్చిన పదిమందితో మామ అనిపించారు. ఈ విషయమె మండల ప్రజా పరిషత్ విస్తీర్ణ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయం కావడంతో అందరూ బిజీ అవడం వలన కొంత సమాచారం చేర వేయడంలో అలసత్వం జరిగిందన్నారు కొంతమంది చెప్పినప్పటికీ ఎండల వలన రాలేకపోయారని అన్నారు ఈ కార్యక్రమంలో కెవి సూర్యనారాయణరాజు జడ్పిటిసి అప్పలనాయుడు సన్యాసి నాయుడు వైస్ ఎంపీపీ తిరుపతిరావు మండల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడి
### - డిహైడ్రేషన్ తలెత్తకుండా జాగ్రత్తలు తప్పనిసరి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో వడదెబ్బకు గురి కాకుండా ఉండేలా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడిం చారు. మండల పరిధిలోని సన్యాసి రాజుపేట గ్రామములోని ఆరోగ్య ఉప కేంద్రమును శనివారం పరిశీలించిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికమైన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా ఆరు బయట పని చేసేవారు ఏదైనా పనినిమిత్తం బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తరచూ నీళ్లు తాగడంతో పాటు డిహైడ్రేషన్ తలెత్తకుండా చూసు కోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా బయటకు వెళ్లేవారు తెలుపు లేతరంగుల పలుచటి కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. అదేవిధంగా తలపై టోపీ పెట్టు కోవాలని లేదా రుమాలు చుట్టు కోవాల్సి ఉందన్నారు. నీళ్లు, నిమ్మరసం ,కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్, వంటివి తాగాలని తెలిపారు. ఎండలో పనిచేసేవారు ఇబ్బందిగా అనిపిస్తే తక్షణమే చల్లని ప్రదేశంలో సేద తీరాల న్నారు. అధిక వేడివల్ల ఆహారం త్వరగా పాడవుతుందని అటువంటివి తింటే డయేరియాకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, మధ్యాహ్నం పూట బయటకు వెళ్లొద్దని డాక్టర్ జగన్మోహనరావు సూచించారు.

## టీడీపీ అభ్యర్థి జగదీశ్వరికి మద్దతుగా కొత్తూరులో ప్రచారం

### - మండల టీడీపీ కన్వీనర్ మధు ఆధ్వర్యంలో కార్యక్రమం
### - పాల్గొన్న టీడీపీ నాయకులు సత్తిబాబు, తవిటినాయుడు పురుషోత్తంనాయుడు తదితరులు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ, ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరికి మద్దతుగా మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమమును నిర్వహించారు. ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూధన రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) మరడాన తవిటినాయుడు, మర్రాపు పురుషోత్తమనాయుడు, అంబటి తవిటినాయుడు, కోట భరత్ కుమార్, ముదిలి బాబు విజయ వాంకుసం, యడ్ల శ్రీనివాసరావు, బొచ్చ జగదీష్ తదితర నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వ హించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై అవగాహన కల్పించారు. తెలుగుదేశం, జనసేన , బిజెపి , ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కునేందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి అప్పల నాయుడు, కండేన బలరాము నాయుడు, చొక్కాపు దామోదర నాయుడు, పల్ల మోహనరావు, తోపాటు జనసేన నాయకులు, బిజెపి నాయకులు, పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

### జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు వి.బ్రహ్మారెడ్డి



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** నవ సమాజాన్ని నిర్మించ గలిగే శక్తి ఉపాధ్యాయులకే ఉందని జనవిజ్ఞాన వేదిక జాతీయ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులను ఉపాధ్యాయులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దగలిగితే వారి ద్వారా నవ సమాజ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం కంటోన్మెంట్ లో ఓ ప్రైవేట్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ ఆధ్వర్యంలో నవ సమాజం-ఉపాధ్యాయులు పాత్ర అంశంపై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నవ సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలను నేర్పించాలని అన్నారు. విద్య విజ్ఞానాన్ని అందిస్తే, నైతిక విలువలు నవ సమాజ నిర్మాణానికి ఉపయోగపడతాయని తెలిపారు. నవ సమాజ నిర్మాణం ద్వారా సామాజిక మార్పులు కలిగి తద్వారా దేశం పురోభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి, జనవిజ్ఞాన వేదిక జాతీయ విద్యా విభాగం కన్వీనర్ డాక్టర్ ఏవి రాజశేఖర్,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, సమత విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సుజాత, జెవివి సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ డప్పు శ్రీను, నగర ప్రధాన కార్యదర్శి పి.షణ్ముఖరావు,జెవివి జిల్లా నాయకులు రమేష్ రాజు, సుంకర సూర్యనారాయణ, సీరాపు శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చోడవరంలో సీఎం రమేష్ సోదరి ఎన్నికల ప్రచారం



**చోడవరం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణంలోని చందక వీధి, గండికోట తదితర ప్రాంతాల్లో అనకాపల్లి పార్లమెంటు బిజెపి, టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ సోదరి విజయలక్ష్మి వారి కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అనకాపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సీఎం రమేష్, చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ కుటుంబ సభ్యులు జ్యోతి, తేజ, స్థానిక బిజెపి నాయకులు అమర్నాథ్, దేవరపల్లి చంటి, భాస్కర్, జనార్ధన్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు నాగలక్ష్మి ,వెంకట,లక్ష్మి, హైమా, జనసేన నాయకులు గూనూరు మూలునాయుడు, జనార్ధన్, కర్రీరమేష్, స్థానిక బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకాపా అరాచక పాలనపై ఎన్డీఏ ఛార్జ్ షీట్ పత్రాల ఆవిష్కరణ



**పూసపాటిరేగ, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** వైకాపా లన అరాచక ఆగడాలపై ఎన్డీఏ విడుదల చేసిన చార్జిషీట్ పత్రాలను జనసేన, తెదేపా బాజపా నాయకులతో కలిసి తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్ఛార్జ్ కర్రోతు బంగారు రాజు శనివారం ఆవిష్కరించారు. ఛార్జ్ షీట్ పత్రాల్లో పొందుపరిచిన అంశాలను ఈ సందర్భంగా వివరించారు. వైకాపా ఐదేళ్ల పాలనలో అంతా అరాచకాలతో కూడిన పాలనగా సాగిందని ఈ సందర్భంగా కూటమి నాయకులు వైకాపాలనపై విరుచుకుపడ్డారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సొంత బాబాయిని చంపించినట్లు రాష్ట్రం కొడై కూస్తున్న అటువంటి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారంటూ ముఖ్యమంత్రి పాలన అరాచకాలతో అడ్డాగా మారిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అరాచక పాలన పోవాలంటే తెదేపా, జనసేన, భాజపా కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని కోటమ నాయకులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శంకర్రావు, చిన్నం నాయుడు, ప్రసాదరావు, సూర్యనారాయణ మూర్తి రాజు, జనసేన భాజపా ఇంచార్జ్ బూరెలు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన 47వ వార్డులో బిజెపి నాయకులు



**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** 47 వ వార్డు కంచరపాలెం బాపూజీ నగర్ కు చెందిన పలుగురు బిజెపి శ్రేణులు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు పార్టీలో చేరినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికులలా పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని వారికి కొరారు .పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. జాయినింగ్ అయినవారు. కేబుల్ గోవింద్ రెడ్డి మక్కా శివ, జి. నాని, కె ఆదిలక్ష్మి,కె అనిత దేవి, జి. ఎల్లయమ్మ, రామతల్లి,అచ్చియమ్మ,ఈ కార్యక్రమంలో సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కైలాష్ భూమిని సందర్శించిన సౌత్ ఆసియా ఆఫీస్ ఉన్నతాధికారి సంజయ్ పర్మార్



**విజయనగరం టౌన్, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆద్వర్యం లో సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న రోటరీ సెంట్రల్ కైలాష్ భూమి (శ్మశానవాటిక) నీ ,డాక్టర్ పి వి జి రాజు రోటరీ హెల్త్ సెంటర్ నిర్వహణని పరిశీలించే నిమిత్తం ఈ రోజు ఉదయం రోటరీ సౌత్ ఆసియా ఆఫీసు ఉన్నతాధికారి సంజయ్ పర్మార్ ఆకస్మిక సందర్శన చేసారు హెల్త్ సెంటర్ నందు నిర్వహిస్తున్న వైద్య సేవలు ఫిజియోథెరపీ ల్యాబ్ శుద్ధి చేయబడిన తాగునీటి సరఫరా జానరిక మందుల షాపు నిర్వహణ పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేసారు కైలాష్ భూమి నందు గల 40 అడుగుల శివుని విగ్రహం చుట్టూ ఉన్న పూల తోటలు కడచూపు అంతిమ యాత్ర వాహనాలు ఫ్రీజర్ బాక్స్ ల నిర్వహణ మనసుకి హత్తుకునే విధంగా ఉన్నాయని ప్రశంసించారు హెల్త్ సెంటర్ చైర్మన్ సిపి జైన్ కార్యదర్శి నాగేశ్వర రావు కైలాష్ భూమి చైర్మన్ గుడిశా శివ కుమార్ కార్యదర్శి టి ఎల్ ఎన్ మూర్తి లు సంజయ్ కి వివరాలు ఈ కార్యక్రమం లో రోటరీ పూర్వ మాడిపల్లి రామారావు గవర్నర్ ఎలెక్ట్ మల్లా వెంకటేశ్వర రావు క్లబ్ అధ్యక్ష్ కార్యదర్శులు ఉడతు రాజేష్ అరుణ్ సోడానిలు పాల్గొన్నారు.

## స్థానికేతరులను తరిమి కొట్టి స్థానిక అభ్యర్థి మామిడికి పట్టం కట్టండి

### మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పిలుపు



**కొత్తూరు, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** పాతపట్నం నుండి పోటీ చేస్తున్న స్థానికేతర వ్యక్తిని ప్రజలు తమ ఓటు తో తరిమి కొట్టి స్థానికుడైన ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన మామిడి గోవిందరావు ను గెలిపించాలని మండలం పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు అన్నారు. కొత్తూరు ఉపాధి వేతన దారులతో లోతుగెడ్డ సమావేశమాయ్యారు. రాష్ట్రానికి చంద్రబాబు, పాతపట్నం కు మామిడి గోవిందరావు గెలుపు ఆవశ్యకత ను ఆయన వివరించారు. ఈ ఐదేళ్లలో నియోజక వర్గం అభివృద్ధిలో వెనుక బడిపోయిందని, స్థానికుడైతే భౌగోలిక పరిస్థితులు తెలుస్తుస్థాయాన్నారు. అన్నారు. స్థానికేతరులను ఈ ఎన్నికలలో నియోజకవర్గానికి దూరంగా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి.. గెలిపించండి అండగా ఉంటా



**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** సీతమ్మధార ఆక్సిజన్ టవర్స్ లో ఇంటింటి ప్రచార నిర్వహించిన కె.కె రాజు విశాఖ ఉత్తర నియోజవర్గం పరిధి సీతమ్మధార రైతు బజార్ సమీపంలో గల ఆక్సిజన్ టవర్స్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాలలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే మీ అందరికీ అండగా ఉంటారనని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, అశోక్ రెడ్డి, సతీష్ వర్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1వ తేదీనే ఇంటి వద్దకే పెన్షన్‌లు



**పాలకొండ, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు 1వ తేదీనే ఇంటి వద్దకే పెన్షన్ లను అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం పాలకొండ ఇంచార్జ్ పడాల భూదేవి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు , పాలకొండ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గండి రామినాయుడు ఆధ్వర్యం లో నిరసన ర్యాలీ నిర్వహించారు . వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై టిడిపి-జనసేన-బిజెపి కూటమి(ఎన్.డి.ఎ) విడుదల చేసిన ఛార్జిషీట్ ని విడుదల విడుదల చేశారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సామంతుల దామోదరరావు, మాజీ అధ్యక్షులు అంగురూ దశరద నాయుడు, మాజీ ఎంపీటీసీ బి.జయలక్ష్మి,మాజీ ఎంపీపీ సవర కుంపి, మాజీ సర్పంచ్ కోట సంగం నాయుడు, కొత్తకోట రాజారావు, కొత్తకోట గోవిందరావు, ఎస్ గోవిందరావు మాజీ సర్పంచ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మూర మోహనరావు, సవర కూర్మారావు ఎంపీటీసీ, సవర మంగయ్య, సవర సిమ్మయ్య, బీజేపీ నాయకులు వలురౌతు. ప్రసాదరావు, కొత్తకోట తిరుపతి రావు, చంద్రమ్మ, అరిక. అమల, కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ వేతన దారుల వద్ద ఎన్నికల ప్రచారం



**వంగర, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:** ఉపాధిహామీ పథకం వేతన దారుల వద్ద (చెరువుల) తెలుగు దేశం నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలంలో బంగారు వలస,కొప్పరవలస గ్రామాల వద్దను శనివారం నాడు రాజాం నియోజకవర్గ టీడీపీ ఏస్.సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి బలగ సాయి, కొప్పర బుజ్జి, మజ్జి ఉదయ్ రాం, ఎం.గణపతి రావుతదితరులు పాల్గొనీ తెలుగు దేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుజి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్(సంక్షేమ పథకాలు) గురించి వివరిస్తూ వేతన దారులకు ఆ కరపత్రాలు అందజేసారు.అనంతరం రాజాం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థికోండ్రు మురళీమోహన్ కు తెలుగు దేశం,సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి, ఎం.గణపతి రావు కొప్పర బుజ్జి, మజ్జి ఉదయ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య శ్రీకాకుళం

## క్షతగాత్రునికి ఆర్ధిక సాయం



నరసన్నపేట, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: సారవకోట మండలం, కుమ్మరిగుంట గ్రామంలో ఇటీవల ప్రమాదవసత్తు గుర్రై తన రెండు కాళ్ళను పోగొట్టుకున్న బోర. కురవయ్య నిరుపేద కావటంతో చికిత్స కొరకు వెటర్నిటి ఉద్యోగి రవి కుమార్ సాహూను సంప్రదించగా, తన మిత్రుల సహకారంతో ఆర్థికంగా 8 వేల రూపాయలు ఈ రోజు అందజేయడము జరిగిందని రవి సాహు తెలిపారు. దీనికి సహకరించిన అందరకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవి సాహు మాట్లాడుతూ ఆపదలో ఉండే నిరుపేదలను ఆదుకోవాలని, దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

## ఉపాధి హామీ వేతనదారుల వెతలు పట్టవా



శ్రీకాకుళం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: ఎండలు మండిపోతున్నా, వేతనదారులు మాడిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నియోజకవర్గం తెలుగుమహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ ఆవేదన వ్యక్తం చేసారు. గార మండలం కళింగపట్నం పంచాయితీలో పొట్నూరు కృష్ణమూర్తి, ఎంపీటీసీ కీలుగు శ్రీధర్ రెడ్డి, తాళ్లూరి శివ, నర్సింహా, ప్రసాద్ మాస్టర్ ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల తరపున ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు చెరువులను సందర్శించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. బాబు సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు వరాలు అని పేర్కొన్నారు. మహిళలు, యువత, రైతు తదితర వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పథకాలు తోడ్పాడతాయని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ గూటికి శ్రీశయనులు



శ్రీకాకుళం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో భారీ సంఖ్యలో శ్రీ శయన కుటుంబాలు అధికార వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పంచన శనివారం చేరాయి. అరసవల్లిలోని శ్రీశయన వీధికి చెందిన 400 కుటుంబాలు కూటమి రాయిపిల్లి అర్జున్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సమక్షంలో టీడీపీలో చేరాయి. వారికి గొండు శంకర్ కండువాలను వేసి పార్టీలోకి సాధర స్వాగతం పలికారు. అదేవిధంగా గార మండలం అంపోలు పంచాయితీ లింగాలవలస గ్రామానికి చెందిన 40 శ్రీశయన కుటుంబాలు వైసీపీకి వీడ్కోలు పలికి తెదేపాలో చేరాయి. గుజ్జల హిమగిరి ఆధ్వర్యంలో వీరంతా కిష్టప్పపేటలో కూటమి అభ్యర్థి గొండు శంకర్ నివాసంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సామాన్యుడి చేతిలో చిత్తుగా ఓడిపోతామన్న భయంతో ధర్మాన మైండ్ గేములు ఆడుతున్నారని అన్నారు. అయినప్పటికీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ధర్మాన మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున శ్రీశయన కుటుంబాలు టీడీపీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. శ్రీ శయనులకు టీడీపీ అండగా ఉంటుందని, వారి అభివృద్ధికి సహకరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా మళ్లీ నాదే విజయం

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సిదిరి అప్పలరాజు

పలాస/మందస, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు కుటుంబం ఓటమి భయంతో. భయపడి సరికొత్త జిమ్మికులు చేస్తున్నాడని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా భారీ మెజారిటీతో తన గెలుపు ఖాయమని పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రివర్యులు డాక్టర్ సిదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలం వి జ పురంలో ( వీరగన్నమ్మ పురం) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కర్రీ గోపాలకృష్ణ వైసిపి కార్యకర్తలు నాయకులతో కలిసి శనీవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సిదిరి అప్పలరాజుకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రచారంలో మమ్మల్ని ప్రజలు చక్కగా ఆదరిస్తున్నారని, పలాస నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రచారం ప్రారంభించామన్నారు. టిడిపి ఓటమి భయం పట్టుకుందని, నామినేషన్లకు తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు కి ప్రజానీకం ప్రజా ఆదరణ కరువైందని ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలకు టిడిపి జిమ్మిక్కులు తెలుసునని,2024 ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలని ప్రజలు ప్రజానీకం ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా వైసిపి వేల మెజారిటీతో విజయం సాధించి రెండవసారి పలాస లో వైసీపీ జండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కర్రీ గోపాలకృష్ణ. సీనియర్ నాయకులు మరియు పట్టణ వైసిపి అధ్యక్షులు. పెద్ద ఎత్తున మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఎస్.ఎస్.టి.ఎఫ్. శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



శ్రీకాకుళం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్, శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కరిమి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. శ్రీకాకుళం జిల్లా కేంద్రాన భారత స్కౌట్స్, గైడ్స్ భవన్ లో జిల్లా అధ్యక్షులు వై.వి.రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంఘిక శాస్త్ర సిలబస్ భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్య తో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకు రెండేసి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ పోస్టులు కేటాయించాలని పలు తీర్మానాలు ఆమోదించారు. నూతన కార్యవర్గంలో రాష్ట్ర కౌన్సిలర్లుగా కరిమి రాజేశ్వరరావు,కె.రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులుగా వై.వి.రమణ, జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ గా మక్కా శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షులుగా తులగాపు కేశవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాడాన రాజు, గౌరవ సలహాదారు గా డి.కేశవ రావు, సహాధ్యక్షులుగా బి.ముకుందరావు,ఉపాధ్యక్షులుగా ఎల్.గుణశేఖర్,ఆర్థిక కార్యదర్శిగా ఆర్.అన్నాజీరావు, ఎన్. ఎమ్. ఎమ్. ఎస్. కమిటీ కన్వీనర్ గా ఎమ్.లక్ష్మణ రావు, అకడమిక్ కమిటీ కన్వీనర్‌లగా టి.రమణ, డాట్ కమిటీ కన్వీనర్ గా ఎస్.రమణ,టెక్నికల్ సెల్ కన్వీనర్ గా కె.సంతోష్ కుమార్, మహిళాధ్యక్షురాలుగా అధికార్ల పార్వతి, మహిళా ప్రధాన కార్యదర్శిగా సి.హెచ్.సుబ్బలక్ష్మి, మహిళా ఉపాధ్యక్షులుగా జి.పావని కుమారి, ఎస్.స్వప్న, టెక్కలి డివిజన్ అధ్యక్షులుగా సామ సంజీవ రావు,ప్రధాన కార్యదర్శిగా బొడ్డేపల్లి పాపారావు, శ్రీకాకుళం డివిజన్ అధ్యక్షులుగా పి.వి.రమణ మూర్తి,ప్రధాన కార్యదర్శిగా జి.జనార్ధనరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## వంశధార నిర్వాసితుల భూసేకరణ చట్టం 2013 ఎక్కడకు వెళ్ళింది



- నిర్వాసితులకు అరకొరగా పంపిణీ చేసిన అదనపు పరిహారం
- నదులు , భూములు మనవి, నీరు మాత్రం ఇతర ప్రాంతాలకు
- వలస వచ్చిన ఎమ్మెల్యే ఏం చేస్తుందని మామిడి సూటి ప్రశ్న

కొత్తూరు, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: వంశధార నిర్వాసితులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ వారికి న్యాయం చేసేందుకు 2013 భూ సేకరణ చట్టం అమలు చేస్తామని గత ఎన్నికల్లో భూటకపు హామీలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నమ్మించి వంశధార నిర్వాసితులను మోసం చేశాడని పాతపట్నం కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు యల్ యన్ పేట మండలంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మండలం లోని మోదుగువలస, చిన్న కొల్లివలస,పెద్ద కొల్లివలస,జగన్నాదపేట, కొమ్మువలస ఉప్పరపేట, గొట్టిపల్లి , తాయిలాంబాపురం, గ్రామాల్లో మామిడి ముమ్మరంలగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అబద్ధపు హామీలతో 11వేల మంది నిర్వాసితులకు మోసం చేసిన వైసీపీ,మళ్ళీ అదనపు పరిహారం అరకొరగా పంపిణీ చేసి తీవ్ర అన్యాయం చేసిందని గోవిందరావు అన్నారు.భూములు, నదులు, మనవి, సాగు, త్రాగు నీరు మాత్రం ఇతర ప్రాంతాలకు మళ్ళించడం ఎమ్మెల్యే అసమర్థతే కారణమని, అయనన్నారు. తెలుగుదేశం దేశం ప్రభుత్వంలోనే నిర్వాసితులకు సమ న్యాయం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగు తాయాన్నారు. నిర్వాసితుల స్థితిగతులు మారాలంటే కూటమి ప్రభుత్వం అధికారం లోనికి రావడానికి కూటమి అభ్యర్థిగా నన్ను యంపి అభ్యర్థి కింజరాపు రామ్మోహన్నాయుడు గెలిపించాలని పిలుపునిచ్చారు. మా ఇద్దరినీ గెలిపించి చట్టసభలకు పంపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. మోతిక వలస కాలనీ లో మాజీ యంపిపి గవర చిట్టీబాబు కలసి తనకు మద్దత్తు ఇవ్వాలని మామిడి కోరారు. పలు గ్రామాల్లో మామిడి కి మహిళలు హరతులు ఇచ్చి స్వాగతం పలికారు. మామిడి ఎన్నికల ప్రచారం లో సూపర్ సిక్స్ పథకాల తో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన వెంట మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పార్టీ మారిన పేట ఉపసర్పంచ్ కృష్ణబాబు

### టిడిపిలోకి ఆహ్వానించినఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: వైసీపీపార్టీకి మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ పదవీకి రాజీనామా చేసి టీడీపీ పార్టీలో చేరిన సాసుపల్లి క్రిష్ణబాబు పార్టీ కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. నియోజకవర్గ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి సంక్షేమ ఉమ్మడి పార్టీల అభ్యర్థి కాబోయే శాసన సభ్యులు రమణమూర్తి తోనే సాధ్యం అనే నమ్మకముతో పార్టీ కీలక నేతలు, పట్టణ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన ఉప సర్పంచ్ కృష్ణ బాబు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాలుగా నరసన్నపేట పట్టణంలోజరిగిన అభివృద్ధి శూన్యమని, ప్రభుత్వ భూములు కబ్జాలు, దౌర్జన్యాలు దోపిడీలుకు అడ్డాగా పంచాయితీ కార్యాలయం మారింది అని , కమిషన్లు వసూళ్లు కార్యాలయంగా గ్రామపంచాయతీ కార్యాలయం తయారైందని వాటిని నిలువరించలేక వైయస్సార్సీపీ పార్టీని వీడవలసి వచ్చిందని, ప్రజా ఆస్తుల పరిరక్షణ ప్రజలకు సేవ చేయడమే రాజకీయ ప్రధానఅజెండా కావాలని,కనీ ప్రస్తుత పరిస్థితులు దానికి భిన్నంగా ఉండడండబ్బు కోసమే రాజకీయాలు చేసేహీనస్థితికి నరసన్నపేట రాజకీయాలు చేరుకున్నాయని ప్రభుత్వ ఆస్తులను రక్షించడం తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని అందువల్ల వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని కృష్ణబాబు వ్యాఖ్యానించారు.వైసీపీపార్టీలో నాయకులు ఎవ్వరుకూడా ప్రజలు పక్షాన పని చేసిన తీరు కానరావడంలేదని, ప్రజలకు తన వంతు మంచి చేయాలని ఉద్దేశంతో అన్యాయాలను ఎదిరించేందుకు క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో చేరి రమణమూర్తి తో నడవాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందనిఅన్నారు.నరసన్నపేట మేజర్ పంచాయతీలోకృష్ణ బాబుతెలుగుదేశం పార్టీలోకి చేరడంశుభ పరిణామమని పార్టీకి పట్టణంలో బలం పెరిగిందని, విజ్ఞత కలిగిన నాయకులుతెలుగుదేశంలో చేరడం రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావడం, నరసన్నపేట పట్టణాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకుమీ అందరి సహకారంతో ముందుకు నడవడం జరుగుతుందనిఈ సందర్భంగాఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో లజనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్, జడ్పీటీసి ప్రతినిధి మెండ రాం బాబు, మాజీ జిల్లా కేంద్ర బ్యాంక్ చైర్మన్ డోల జగన్, పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గొద్దు చిట్టిబాబు, లీగల్ సెల్ కార్యదర్శి రోనాంకి కృష్ణం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ ,ఎస్సీ సెల్ కార్యదర్శి బేవర రాము, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఊర్ణ రాజేశ్వరి వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు మరియు వార్డు సభ్యులు బోయిన సతీష్, బత్కాల సంతోసి, గోలివి రామారావు మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి కల్పన, సంపద సృష్టి, చంద్రబాబుకే సాధ్యం



: బగ్గు రమణమూర్తి
- పేటలో ఊపందుకున్న టిడిపి ప్రచారం
- చేరికలతో నూతన ఉత్సాహం

నరసన్నపేట, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గంలో ఉమ్మడి టిడిపి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఎన్నికల ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కుటుంబ సభ్యులతోపాటు బిజెపి జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సహకారంతో నియోజకవర్గ నలుమూలలు నరసన్నపేట పట్టణం పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని తమదైన శైలిలో నిర్వహిస్తూఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న చేరికలతో నూత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. గతంలో తాను శాసనసభ్యులుగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ఇంటింటా ప్రచారం చేస్తూ, సంక్షేమము అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని వివరిస్తూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతోఅన్ని వర్గాల ప్రజలకుమేలు జరుగుతుందని ,అప్పుల మయమైన రాష్ట్రాన్నిస్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చే శక్తి చంద్రబాబుకే ఉందని, విజన్ కలిగిన నాయకుడుమన రాష్ట్రానికి ముఖ్యమంత్రి గాకావాలని అదిచంద్రబాబుతోనే సాధ్యపడుతుందని, సంపద సృష్టించి యువతకు ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా లక్షల కుటుంబాలు వృద్ధిలోకి వస్తాయని, సంక్షేమం పేరుతో దోపిడీ చేసిన జగనన్న ప్రభుత్వానికి మంగళం పాడాలని, బటన్ నొక్కాడానికే ముఖ్యమంత్రి అయితే ఆబటన్ ముసలమ్మయిన నొక్కుతుందని, సంపద సృష్టించడం చేతకాని జగన్ లాంటి ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ కి అవసరం లేదని, అందరికీసంక్షేమాన్ని అభివృద్ధిని అందించగలచంద్రబాబును ముఖ్యమంత్రిగా తెచ్చుకుందామని విజ్ఞప్తి చేస్తూ శనివారం ఎన్నికల ప్రచారాన్ని నరసన్నపేట పట్టణంలో మాతీనగర్ 1,2 వీధుల్లో, లక్ష్మీ నగర్ పరిధిలోఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు.సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసిఅత్యధిక మెజారిటీఇవ్వాలనితెలుగుదేశానికి అండగా నిలబడాలనివిజ్ఞప్తి చేస్తూముందుకు సాగారు. ప్రచార పర్వంలోతెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మాన ఎన్నికు యుక్తులు పన్నినా తనదే విజయం

శ్రీకాకుళం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: ధర్మాన ఎన్ని కుయుక్తులు పన్నినా ఎన్నికల్లో తాను విజయదుందుభి మోగించడం ఖాయమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ ప్రకటించారు. కుట్రలపై వున్న చిత్తశుద్ధి మున్సిపల్ ఎన్నికలపై లేదని ధర్మానను విమర్శించారు. నగర పరిధిలోని 48వ డివిజన్ ఫాజుల్ బాగ్ పేటలో సురకాసి వెంకటరావు ఆధ్వర్యంలో శనివారం ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో గొండు శంకర్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, వారి సమస్యలు వింటూ. నేనున్నా అన్న భరోసానిచ్చారు. ఈ సందర్భంగా శ్రీశయన వీధిలో కుటుంబాలు మొత్తం గొండు శంకర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, నామినేషన్ ఘట్టానికి తరలివచ్చిన ప్రజలను చూసి ఓటమి భయంతో ధర్మాన వెన్నులో వణుకు పుట్టిందనారు. ఆ భయంతోనే కుట్రలు, కుతంత్రాలకు తెర తీసారని, గొడవలు, అల్లర్లు సృష్టించేందుకు పన్నాగాలు పన్నుతున్నారని ఆరోపించారు. మైండ్ గేమ్ రాజకీయాలకు పాల్పడుతున్నారని, ఇప్పటికే మూడు నాలుగు బృందాలను నియోజకవర్గం నలుమూలలకు పంపారన్నారు. లక్ష మంది వచ్చినా తగ్గేదేలేదని, ధర్మాన కుట్రలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా వున్నానని స్పష్టం చేసారు. ఆయన కుట్రలకు సరైన దెబ్బ అరసవల్లి శ్రీ శయన వీధిలో తగిలిందని చెప్పారు. ఈ కుట్రలపై ఉన్న చిత్తశుద్ధి మున్సిపల్ ఎన్నికలపై పెట్టివుంటే తన కింద కార్యకర్తలు నాయకులు అయివుండేవారని ఎద్దేవా చేసారు. కార్యకర్తలు నాయకులు కాకూడదా అని




ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన అరునెలల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి కార్యకర్తలను కార్పొరేటర్లను చేస్తానని ప్రకటించారు. నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పని చేయని ధర్మాన ఏ మొఖం పెట్టుకుని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. డివిజన్లోని శ్రీ శయన కుటుంబాలు పార్టీలో చేరడం ఆనందంగా ఉందని. వారికి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఏ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శిల్లా శ్రీనివాసరావు, మద్ది అప్పలరాజు, ఆలపాన గోవిందరెడ్డి, తిప్పనా రామారావు, బచ్చు ఈశ్వర్ రెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ, నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ఇంచార్జిలు. అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న మేనిఫెస్టో జనరంజకం

- ప్రజలపై జగనన్నకు చెక్కుచెదరని ప్రేమ
- వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి ప్రకటించిన పార్టీ ఎన్నికల మేనిఫెస్టో 2024 జనరంజకంగా ఉందని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గత ఐదేళ్ళ కాలంలో 2019 మానిఫెస్టోలో ప్రకటించిన అన్ని హామీలు 99శాతం పూర్తిచేశారని అన్నారు. ఈ మేనిఫెస్టోలో మరింత రెట్టింపుగా నిధులు కేటాయిస్తూ అమలుచేస్తారనే ఆశాభావం ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ప్రజల సంక్షేమంపై జగన్నకు చెక్కుచెదరని ప్రేమ ఉందని, దీంతో అది మరింత రెట్టింపైందని రుజువవుతోందన్నారు.

## పేదల తలరాతలు మార్చగలిగే జగనన్నకు ఓటు వేయండి

- జగనన్న సంక్షేమ పాలనకు పట్టంగట్టండి
- మేలు చేసిన ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించండి
- తండ్రి కోడుకులు రాజన్న జగనన్న పాలనలోనే సిక్కోలు జిల్లా అభివృద్ధి

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకుందాం



జలుమూరు, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: పేదల తలరాతలు మార్చగలిగే సమర్థవంతమైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న ప్రభుత్వం మళ్లీ గెలిపించుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ కోరారు. శనివారం ఉదయం జలుమూరు మండలం యలమంచిలి , అక్కురాడ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. వెనకబడిన మన జిల్లాకు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి, మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన కాలంలోనే అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. మన జిల్లా అభివృద్ధి కి కారకులైన జగనన్నను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆయన కోరారు. రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు.ఈసందర్భంగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో యువ నాయకులు , ధర్మాన రామలింగం నాయుడు చేపట్టిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఇంటింటా కుంకుమ తిలకాలు కర్పూర హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎసిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గురువెళ్ళి రమణి, దాము మన్మధరావు, తోపాటు, జేసి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ తోపాటు స్థానిక నాయకులు ఎలమంచి సర్పంచ్, మెండ రవికుమార్ సర్పంచ్, చంచల జోగారావు,బైరి రామారావు, దండగల అసిరి నాయుడు, తర్ర కామేసు, పోగోటి కన్నయ్య, తర్ర అనిల్ కుమార్, చంచల చిన్నప్పన్న, చల్ల రామమూర్తి నాయుడు, చంచల ఆదినారాయణ, తిరుమల, బోర లక్ష్మణ, లొట్టి శ్రీనివాసరావు, లింగబెరి అప్పన్న,వెలమల దొరబాబు, బదబందల మన్మధరావు, బోర బాలకృష్ణ, వైసీపీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతోనే అభివృద్ధి

### ఎంపీ రామ్మోహన్ నాయుడు



పలాస, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: పలాస మండలం ,మామిడిపల్లి గ్రామంలోబాబుబిసూపర్‌బిసిక్స్ పథకాలు వివరిస్తూ. పలాస నియోజకవర్గం లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని. ప్రజలను చైతన్యం కలిగిస్తూన.. రేపు రానున్న ఎన్నికల రణరంగంలో ఈ నియంత అవినీతి ఆటవిక పాలనను గద్దె దించి ప్రజా ప్రభుత్వం అయిన తెలుగుదేశం, జనసేన, ఎన్డియే కూటమికి ఘనవిజయం కట్టబెట్టాలని గ్రామస్తులను కోరటమైనది. ఈ కార్యక్రమంలో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు ,గ్రామ, మండల పార్టీ నాయకులు, టీడిపి-జనసేన-బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.పలాస మండలం ,బొడ్డపాడు గ్రామంలో బాబుబిసూపర్‌బిసిక్స్ పథకాలు వివరిస్తూ. పలాస నియోజకవర్గం లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని. ప్రజలను చైతన్యం కలిగిస్తూన.. రేపు రానున్న ఎన్నికల రణరంగంలో ఈ నియంత అవినీతి ఆటవిక పాలనను గద్దె దించి ప్రజా ప్రభుత్వం అయిన తెలుగుదేశం, జనసేన, ఎన్డియే కూటమికి ఘనవిజయం కట్టబెట్టాలని గ్రామస్తులను కోరటమైనది. ఈ కార్యక్రమంలో ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు ,గ్రామ, మండల పార్టీ నాయకులు, టీడిపి-జనసేన-బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి పాల్గొనటమైనది.

## షర్మిలమ్మ సభను జయప్రదం చేయండి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మజ్జి త్రినాథ్

పలాస/మందస, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పార్టీ పిసిసి అధ్యక్షురాలు,దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి( ముఖ్యమంత్రి) కుమార్తె వైయస్ షర్మిలమ్మ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆదివారం పలాస నియోజకవర్గానికి వస్తున్నారని కాంగ్రెసుపార్టీ పలాస ఎమ్మెల్యే అభ్యర్థి మజ్జి త్రినాథ్ ఒక ప్రకటన తెలిపారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి శ్రీకాకుళం జిల్లాలోని 2024 కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న అభ్యర్థుల కోసం ప్రచారం చేయుటకు ( 28/ 4/ 2024 )ఆదివారం నాడు సాయంకాలం నాలుగు గంటలకు టెక్కలిలో మరియు సాయంకాలం ఏడు గంటలకు పలాస కాశీబుగ్గలో. బస్ స్టాండ్ కు ఎదురుగా భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ మరియు దివంగత ప్రియతమ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శిలా విగ్రహాల ధరిన బహిరంగసభలు నిర్వహించడం జరుగుతుంది

కావున ఈ కార్యక్రమానికి ప్రజలు యావన్మంది అధిక సంఖ్యలో హాజరై సభకు కాంగ్రెసు పార్టీ, సిపిఎం, సీపీఐ పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని షర్మిలమ్మ సభను విజయవంతం చేయాలని కోరారు పలాస నియోజకవర్గంలో కాంగ్రెసు పార్టీకి పూర్వ వైభవం రానున్నదనీ మజ్జి త్రినాథ్ తెలిపారు.

### ఉత్తర నియోజకవర్గంలో ఎంపి అభ్యర్థి
## బొత్స ఝాన్సీ ప్రచారం

విశాఖపట్నం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో సంక్షేమ పథకాల ఒరవడి కొనసాగాలంటే మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విశాఖ ను పరిపాలన రాజధానిగా చేసుకుని పురోభివృద్ధి సాధించాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యాలని కోరారు.విశాఖ ఉత్తర నియోజక అభ్యర్థి కె.కె రాజు తదితరులతో కలిసి సీతమ్మధార ప్రాంతంలో శనివారం నాడు ప్రచారం నిర్వహించారు. మహిళలు,యువత కేరింతల నడుమ 14 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పాదయాత్ర, రోడ్ షో తో స్వయంగా కరపత్రాలు పెంచుతూ ఓటర్లను కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోలా గురువులు, వరుదు కల్యాణి, హరి వెంకటరమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశా.. మరో అవకాశం ఇవ్వండి

మందస, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: ఐదేళ్లలో పలాస నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఘనత తనదేనని, మరో మారు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని మంత్రి డాక్టర్ సీధిరి అప్పలరాజు కోరారు. మందస మండలంలోని వీర గున్నమ్మపురం, కుంటికోట, కమలాపురం, అచ్యుతాపురం, వాసుదేవపురం, పిడిమందస, మధ్య, దేవుపురం, మహదేవపురం గ్రామాల్లో శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి లేని పారదర్శక పాలన అందించారన్నారు. ఓటర్లు ఆలోచించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్ ను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మందస ఎంపిపి డొక్కరి దానయ్య,హనుమంతు వెంకట దొర, మందస వైస్ ఎంపీపీ కొర్నాన ఆదినారాయణ, చింతాడ గణపతి, సర్వ సొర్ర డిల్లేశ్వరరావు, బాడ జగన్నాయకులు ఆయా గ్రామాల వైయస్సార్ సిపి సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో సామూహిక లక్ష్మీ గణపతి హోమం



చోడవరం, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ - పట్టణంలోని స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో చైత్ర బహుళ చవితి, సంకటహర చతుర్థి సందర్భంగా సామూహిక లక్ష్మి గణపతి హోమ పూజ కార్యక్రమాన్ని శనివారం భక్తి,శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, కొడమంచిలి షణ్ముఖ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హోమ పూజ నిర్వహించి, కార్యసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారికి విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం దాతల సహకారంతో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### రామారావుపేటలో చలివేంద్రం ప్రారంభం



నర్సీపట్నం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : వేసవికాలం, ఎండలు మండిపోతున్న నేపథ్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచనతో రామారావుపేటకు చెందిన కొంతమంది యువకులు స్థానిక రామాలయం వద్ద శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమానికి హరి చారిటబుల్ ట్రస్ట్ మరియు అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ లు సహకారం అందించాయి. మొదటి రోజైన శుక్రవారం చల్లటి మజ్జిగను చలివేంద్రంలో అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాద హరినాథ్, అల్లాడ సురేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అందరికీ ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఆలోచన వచ్చిన యువకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామారావు పేట యూత్ సభ్యులు పరవాడ మోహన్, పండు, మునుకోటి విజయ్, నాగమణీశ్వరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బృందావనం,ప్రశాంతినగర్ లో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం

పాయకరావుపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:పాయకరావుపేట పట్టణంలోని బృందావనం,ప్రశాంతి నగర్ ప్రాంతాల్లో శనివారం వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులను, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు.ఈ మేరకు వైసీపీ పార్టీకి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,దనిశెట్టి బాబురావు,ఉప సర్పంచ్ జగతా శ్రీను,పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి సత్య మహేష్,పీరాది రాజు, జగతా శ్రీను,ధనిశెట్టి తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నుంచి టిడిపిలోకి 50 మంది చేరిక



పాయకరావుపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్:మండలంలోని మాసాహెబ్ పేట గ్రామంలో ఇతర పార్టీలకు సంబంధించిన సుమారు 50 మంది టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థిని వంగలపూడి అనిత సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా అనిత వీరందరికీ పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,క్లస్టర్ ఇంచార్జ్ కంకిపాటి వెంకటేశ్వరరావు, కంకిపాటి రమణ, కొంతం సత్యనారాయణ, కంకిపాటి సంజీవ కంకిపాటి దొరబాబు, వెలుగుల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు రాకతో వంశీ విజయం ఖాయం



### ఘనంగా సన్మానించిన విల్లూరి దంపతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 27, మేజర్‌న్యూస్ : దక్షిణ నియోజక వర్గంలో విశేష ప్రజాదరణ కలిగిన సీనియర్ నేత సీతంరాజు సుధాకర్ రాకతో టీడీపీ,బీజేపీ బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ గెలుపు ఖాయమైందని విశాఖ టిడిపి పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి అన్నారు. శనివారం సీతంరాజు సుధాకర్ ను విశాఖ టిడిపి పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్చార్జ్, టిడిపి రాష్ట్ర బీసీ గరవ సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమల దేవి చక్రవర్తి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో గులాబీ పువ్వుల గజమాలతో సత్కరించి విల్లూరి చిన్నతల్లి ట్రస్ట్ జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా చక్రవర్తి దంపతులు మాట్లాడుతూ తన సేవ కార్యక్రమాలతో దక్షిణ నియోజక వర్గ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న రాజకీయ దురంధరుడు సీతంరాజు సుధాకర్ విశాఖ రాజకీయాల్లో పెనుసంచలనాలు సృష్టిస్తారన్నారు.సామాన్య కార్యకర్తల నుంచి నాయకులందరూ అభిమానించే సుధాకర్ నేతృత్వంలో అత్యధిక మెజారిటీతో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వంశీ కృష్ణ శ్రీనివాస్ గెలుపొందుతారన్నారు.సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్,విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం శ్రీ భరత్ ల గెలుపుకు నాయకులు,కార్యకర్తలు అలుపెరగని కృషిచేయాలని కోరారు.గెలుపు తెలుగుదేశానిదే అని,బరితెగించిన ప్రత్యర్థి ఆగడాలు అడ్డుకోవాలంటే కౌంటింగ్ వరకు టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ ,29వ వార్డ్ కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు 33వ వార్డు యూనిట్ ఇన్చార్జెస్ గందా సత్య,బూత్ బిఎల్ఎ లు పొట్నూరు మీనాక్షి,సింగంపల్లి మాధవి,ఎల్ దుర్గా,సిహెచ్ వెన్నెల,గుగ్గులం అరుణ ,భరత్ కుమార్,రజిని,శిరీష,యశోద, బొడ్డేటి దామోదర్, సూరిశెట్టి శంకర్రావు, పొలిమేర ఆదినారాయణ, రజిని, గౌరీ వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భీమిలి మండల పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం

భీమునిపట్నం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయము నందు భీమిలి మండలం పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ అభ్యర్థి శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ శనివారం మన పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో చాలా మేనిఫెస్టో చాలా ఆనందంగా ఉంది గతంలో ఎలాగైతే మేనిఫెస్టోని ఒక భగవద్గీత ల ఒక బైబిల్ లాగా ఒక కురాన్ లాగా ఇచ్చిన మాటను ఎలాగైతే నెరవేర్చారో రేపు గెలిచిన తర్వాత కూడా అలాగే నెరవేరుస్తారని మన గ్రామాల్లో ఉన్న ప్రతి గడపకు వెళ్లి చెప్పాలని మరియు మన అభ్యర్థి అవంతి శ్రీనివాస్ కి అలాగే మన పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీకి ఇద్దరికీ ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరాలని చెప్పారు.

## గంటా గెలుపు అభివృద్ధికి మలుపు

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా చేసుకొని పాలన సాగించే నేత గంటా శ్రీనివాసరావు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి అసెంబ్లీ, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం నుండి కూటమి తరపున పోటీ చేస్తున్న గంటా శ్రీనివాసరావు, మతుకుమిల్లి శ్రీభరత్ గెలుపే ధ్యేయంగా భీమిలి జోన్ 3వ వార్డు అప్పికొండవీధి, కాళ్ళవీధి, నల్లివీధి లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. భీమిలి మున్సిపల్ 17 వ వార్డు నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిధిగా విచ్చేశారు. అడుగడుగునా మహిళలు, యువకులు నీరాజనం పట్టారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు అంటేనే అభివృద్ధికి చిరునామా అని అన్నారు. 2014 వ సంవత్సరంలో భీమిలి శాసనసభ్యునిగా ఎన్నికై విద్యా శాఖ మంత్రి అయిన గంటా భీమిలి జోన్లో 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని అన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా, ఏ మండలానికి వెళ్లినా ఆయన చేసిన అభివృద్ధి కంటికి అద్దినట్లు కనిపిస్తుందని అన్నారు. భీమిలి నియోజకవర్గంపై పూర్తిస్థాయి అవహగాహన గంటా శ్రీనివాసరావుకి ఉందని అన్నారు. అలాంటి నాయకుడుని ఎన్నికుంటే మన పిల్లల భవిష్యత్తు, మన సమస్యలు శాస్వతంగా పరిష్కారం అవుతాయని గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాదు అప్పలనాయుడు, 3,2 వార్డు కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాదు చిన్ని కుమారి లక్ష్మీ, బిజెపి నాయకులు కంటుబుక్త రామనాయుడు, కంటుబుక్త సునీత, జనసేన నాయకులు అక్కరమాని దివాకర్ మరియు కూటమి నాయకులు గొలగాని నరేంద్రకుమార్, గాదు సన్యాసినాయుడు, మారోజు సంజీవకుమార్, పెంటపల్లి యోగీశ్వరరావు, కనకల అప్పలనాయుడు, సంకురుభుక్త జోగారావు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, షేక్ అన్వార్, వియ్యపు పోతురాజు, పిళ్ళా తాతారావు, అల్లిపిల్లి సతీష్, మహేష్, దాసరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



ఆరిలోవ, ఏప్రిల్ 27 (మేజర్ న్యూస్ )ప్రాణాపాస్థితిని కలిగించే అరుదైన గుండె వాళ్లు లీకేజ్ వ్యాధి బాధపడుతున్న 55 ఏళ్ల పురుషునకుఆరిలోవ అపోలో ఆసుపత్రి హృద్రోగ వైద్యుల బృందంత్రీ డిస్క్ అంబ్రెల్లా పరికరం సహాయంతో కవాటాన్ని సరి చేశారు. ఈ సందర్భంగాఆరిలోవ అపోలో ఆసుపత్రిలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ పాణిగ్రాహి మాట్లాడారు. హార్ట్ ఫెయిల్యూర్ మరియు ఎనీమియా రోగంతో వచ్చిన ఈ రోగికి ముందుగా ఓపెన్ హార్ట్ సర్జరీ జరిపామని తెలిపారు. అయితే సర్జరీ అనంతరం త్రీడీ ఎకో, సిటి పరీక్షలు జరపగా గుండెలో మెడియల్ సైట్లో అలాగే యాంటీరో లాటరల్ సైట్లోకవాటాలు లీక్ అయినట్లు గుర్తించామన్నారు.అత్యంత ప్రమాదకరమైన లీకులను శస్త్ర చికిత్స లేకుండా విజయవంతంగా మూయగలిగామనితెలిపారు. సమావేశంలో అపోలో వైద్యులు డాక్టర్ బారువ, డాక్టర్ శశాంక్, డాక్టర్ చక్రధర్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సునీల్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ బాలకృష్ణ, సి ఓ ఓ రామచంద్ర, కార్పొరేట్ రిలేషన్స్ డీజీఎం విజయ సారథి తదితరులు పాల్గొన్నారు

## షర్మిల సభకు తరలి వెళ్లిన సిపిఎం శ్రేణులు

డుంబ్రిగుడ ఏప్రిల్ 27మేజర్ న్యూస్:- సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ సిపిఎం ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనార్సను,, అసెంబ్లీ అభ్యర్థి శెట్టి గంగాధర స్వామిను గెలిపించాలని కోరుతూ ఏజెన్సీలో పర్యటించిన ఆమె మొదటగా పాడేరులో పర్యటించి అక్కడి నుంచి హుకుంపేట, డుంబ్రిగూడ మండలాల మీదుగా అరకులోయ చేరుకుంది. స్థానిక మండలంలోని అరకు వారపు సంతలో సిపిఎం నాయకులు షర్మిలకు స్వాగతం పలికి అరకులోయలో నిర్వహిస్తున్న సభకు సిపిఎం శ్రేణులు తరలి వెళ్లారు. దీనికి ముందు అరకు వారపు సంతలోని నారింజ వలస గ్రామంలో ఆ పార్టీ నాయకులు గడపగడపకు కరపత్రాలను పంచుతూ సిపిఎం ఎంపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ



కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆర్ రాము, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు, పి సురేష్ కుమార్ సత్యనారాయణ , టి సూర్యనారాయణ,ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విరామ బైబిల్ పాఠశాల తరగతులు



నర్సీపట్నం అర్బన్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్: నర్సీపట్నం సి.బి.ఎం కాంపౌండ్ నందుగల సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో సిస్టర్ ఎన్ వయోల లిలియన్ ఎన్ ఆర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా వేసవి విరామ బైబిల్ పాఠశాల తరగతులను ఘనంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ బాబు డాక్టర్ సువర్ణ హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అందరూ ఆనందంగా సంతోషంగా ఉండాలని బాగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలనికోరారు. వందలాది మది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా వారికి చక్కని పాటలు బైబిల్ కథలు బైబిల్ తరగతులు చిల్డ్రన్ మూవీస్ యాక్షన్ సాంగ్స్. నీతి కథలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా నుండి పాస్టర్ ఎన్ కృపావరం అండ్ టీం అద్భుతంగా పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల తరగతులను నిర్వహించారని తెలిపారు . ఈరోజుతో వేసవి విరామ బైబిల్ పాఠశాల తరగతులు ముగించామని సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవ డాక్టర్ పి .జయరాజు. పాస్టర్ ప్రజ్ఞాన కుమార్. మహిళలు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు పాల్గొన్నారు.

## వేములపూడిలో తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

నర్సీపట్న అర్బన్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ : జనసేన. టిడిపిబిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి మాజీ ఎమ్మెల్యే ముత్యాలపాప. బోలెమ్ పెదబాబు రాంప్రసాద్ . తన కోడ ళ్ళతో కలిసి వేములపూడి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాయంత్రం జరిగిన ప్రచార కార్యక్రమంలో గడపగడప కు తెలుగుదేశం కార్యక్రమంలో మహిళలు హారతులతో స్వా గతం పలికారు. అయ్యన్నపాత్రుడును మరలా ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ప్రచారంలో అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నర్సీపట్నంలో నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలు తాండవిస్తున్నాయని, ముఖ్యంగా ఇంటింటి కుళాయిల పేరుతో సీసీ రోడ్లు తవ్వేసి వదిలేశారన్నారు. ధరలు పెరిగిపోయి సామాన్యులు బ్రతకడం ఇబ్బందిగా మారిందని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని వృద్ధులు సైతం మార్పు కోరుకుంటున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు గెలిపించడానికి అందరూ కష్టపడి పని చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం రాగానే వృద్ధులకు అందిస్తున్న పెన్షన్ నాలుగు వేల రూపాయలు పెంచి ఇవ్వడంతో పాటు పాటు ఒక నెల అదనంగా 3000 కలిపి పెన్షన్ అందజేయడం జరుగుతుందని అన్నారు. మహిళలకు మేనిఫెస్టోలో అద్భుతంగా అవకాశం కల్పిస్తున్నారని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ని కలలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అయ్యన్నపాత్రులు 30 వేల పైబడి మెజారిటీతో



గెలవడం ఖాయమని దేమ వ్యక్తం చేశారు. అయ్యన్న కోడళ్ళు డాక్టర్ సువర్ణ, దివ్య, భారీ ఎత్తున మహిళా మణులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### 19వ వార్డులో హోరెత్తిన వైసీపీ ప్రచారం



నర్సీపట్నం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మున్సిపాలిటీలోని 19 వ వార్డులో ఆయన నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బయపురెడ్డి చినబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేసిన అనంతరం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచార కార్యక్రమానికి మహిళలు భారీ ఎత్తున రావడంతో ప్రచారం హోరెత్తింది. అడుగడుగునా పూలతోను, మంగళహారతులతోనూ మహిళలు ఎమ్మెల్యే పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, పట్టణ వైసీపీ మహిళా అధ్యక్షురాలు గణమ్మ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, జగనన్న సచివాలయాల కోఆర్డినేటర్ తమరాన శ్రీను, పట్టణ వైసీపీ అధ్యక్షుడు యాకా శివ, కౌన్సిలర్లు మాకిరెడ్డి బుల్లిదొర, శిరసపల్లి నాని, కార్పొరేషన్ డైరెక్టర్ చోటి, కో ఆప్షన్ సభ్యుడు లగుడు స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైసిపి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా కోసిరెడ్డి గణేష్ నియామకం



గాజువాక, మేజర్ న్యూస్వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడుగా కోసిరెడ్డి గణేష్ ను నియామకం చేశారు. జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా గణేష్ ను నియమిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గానికి చెందిన పలువురిని వివిధ పదవుల్లో నియమించారు. అందులో భాగంగా కోసిరెడ్డి గణేష్ ను యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వై.యస్ షర్మిల రోడ్ షో



పాయకరావుపేట ఏప్రిల్ 27 మేజర్ న్యూస్పాయకరావుపేట సూర్య మహల్ థియేటర్ సెంటర్లో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ వై.యస్ షర్మిల రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా వై.ఎస్ షర్మిల మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగాలన్న రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. పాయకరావుపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బోని తాతారావును,అనకాపల్లి జిల్లా ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్ ను హస్తం గుర్తు పై ఓటు వేసి గెలిపించవలసిందిగా పాయకరావుపేట ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి బోని తాతారావు,ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జగతా శ్రీనివాస్,సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలరాజు, సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు, కాంగ్రెస్,సిపిఐ,సిపిఎం పార్టీల మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మనాభం మండల పంట పొలాలలో పసుపు జెండా రెపరెపలు.



పద్మనాభం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ టీడీపీ కార్యకర్తలు, నాయకులు ప్రచారంపై దృష్టి కేంద్రీకరించారు. దీంతో నాయకులు పలు గ్రామాలలో పంట పొలాలలో పసుపు జెండాలను పట్టి పార్టీపై ఉన్న తమ అభిమానంను చాటుకుంటున్నారు. గత వారం రోజుల నుండి గత రబీసీజనులో వేసిన మొక్కజొన్న,చోడి, వరి, నువ్వుల పంటలను ప్రస్తుతం తీస్తున్నారు. దీంతో కరుడు గట్టిన టీడీపీ అభిమానులు పంట పొలాలలో టీడీపీ జెండాలను కట్టి ప్రచారం చేస్తున్నారు.

## మృతి చెందిన మహిళా కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### - జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ.



అనకాపల్లి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ కార్యాలయంలో కె.వి.మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఉమెన్ పి.సి డి.దుర్గాభవాని, నక్కపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ మరణించారు. వీరి తల్లి చందక రాధకు అడిషనల్ కార్పస్ ఫండ్ నుండి రూ.1,00,000/- నగదు చెక్ ను జిల్లా ఎస్పీ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తూ మృతి చెందిన ఉమెన్ పిసి దుర్గా భవాని కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, జూనియర్ అసిస్టెంట్ రోజా పాల్గొన్నారు.